# డాడీ ఆలోచిందు

అందమైన భవంతి ముందు ఆగిన కారులోంచి మిత్రుడితోపాటు తనూ దిగాడు గోవర్థనరావు. ఆ ఇంటిని, ఆ ఇంటి సోయగాన్ని ఒక్క నిముషం అక్కడే నిలబడి చూడసాగాడు.

రావోయ్! లోపలికిరా! అక్కడే ఆగిపోయా వేమిటి?" కమలాకరరావు పిలుపునకు త్రుళ్ళిపడి లేచి వెనకే నడిచాడు గోవర్థనరావు.

ఆ భవనం పైకి ఎంత బాగుందో – లోపల అంతకు పది రెట్లు మనోహరంగా వుంది. మిత్రుని డ్రాయింగ్ రూంలో కూర్చోపెట్టి తాను టాయ్‌లెట్‌లోకి వెళ్ళివచ్చాడు కమలాకరరావు.

"ఏమిటోనోయ్! నాకీమధ్య తరచూ బాత్‌రూంకెళ్ళాల్సిన అవస్త పట్టిందనుకో" అంటూ నౌకరుని పిలిచి టిఫిను, కాఫీ పట్రమ్మని పురమాయించి సోఫాలో కూర్చున్నాడు కమలాకరరావు.

"పెద్దతనాలు వస్తున్నకొద్దీ ఏదో ఒక అవస్థ పడకతప్పదు గదా! బి.పి., షుగర్ అన్నీ చెక్ చేయించుకుంటున్నావా! " అని అడిగాడు గోవర్థనరావు.

"ఆ! ఆ రెండూ వున్నాయిలే! మందులు వాడుతున్నాను"

ఇంతలో నౌకరు ట్రేలో టిఫిన్ ప్లేట్లు, మంచినీళ్ళ గ్లాసులతో వచ్చాడు. తానే స్వయంగా స్నేహితుడికి అందించాడు కమలాకరరావు.

మిత్రుని ఆప్యాయతకు మనసులో సంతోషపడ్డాడు గోవర్థనం. టిఫిన్ తిని కాఫీ త్రాగడం పూర్తిచేశాక తన భవనమంతా చూపించాడు కమలాకరరావు.

అంతా చూశాక మళ్ళీవచ్చి సోఫాల్లో కూర్చున్నారు" మొత్తం మీద కోటీశ్వరుడివయ్యావు. పిల్లలెందరు" ప్రశ్నించాడు గోవర్థనం.

"ఇద్దరబ్బాయిలు, ఒక అమ్మాయి. అల్లుడు ఫారెన్‌లో వుంటాడు. అబ్బాయిల్లో ఒకడు ఇంజనీరు అవబోతున్నాడు ఓ రెండేళ్ళల్లో. రెండవవాడు బి.ఎస్.సి. చదువుతున్నాడు"

"చాలా సంతోషంరా కమలం. కూటికి గుడ్డకి వెంపర్లాడే కుటుంబంలో కష్టాలు పడినవాడివి ఇంత ధనవంతుడివయ్యావంటే నాకు చాలా ఆనందంగా వుంది"

ఆ మాటకు గర్వంగా చూశాడు కమలాకరరావు

"నిజమేరా! అమ్మా, నాన్న చదివించలేనంటే వారాలు చేసుకుంటూ చదువుకున్నాను. కష్టపడ్డాను, స్వయంకృషితో పైకివచ్చాను. చిన్నపని చేసుకుంటూ పట్టుదలతో చదువుకున్నాను. వచ్చిన ఉద్యోగంతో సరిపెట్టుకోక షేర్లు కొన్నాను. అక్కడినుంచి అదృష్టం కలిసివచ్చింది. ఫైనాన్స్ కంపెనీలు పెట్టుకున్నా. రియల్ ఎస్టేట్ బిజినెస్ చేసినా ఏంచేసినా అది లాభాలనే తెచ్చిపెట్టింది గాని ఏనాడూ దేనికీ బాధపడలేదు.

ఒకదాంట్లోంచి ఒకదాంట్లోకి విస్తరించాను. ఏది తలపెట్టినా ఎక్కడా అపజయం కలగకుండా ఈ కోటీశ్వరుల లిస్టులోకి చేరుకున్నాను. ఈ భవంతి నాకు నచ్చినవిధంగా కట్టుకున్నాను. మరో బిల్డింగ్ కడుతున్నాను. మా అబ్బాయి అభిరుచి మేరకు. క్రొత్తగా మరో బిజినెస్ ప్రారంభించాలనుకుంటున్నాను. ఈ అనారోగ్యాలతో ఏ పని ఎలా పూర్తిచేస్తానా అని ఒక్కోసారి భయపడుతుంటాను"

"భయం దేనికిరా! సుస్తీలు మనిషికి కాక మానులకుండవుగా. నీకు కావల్సినంత డబ్బుంది, ఖరీదుగల వైద్యాలు చేయించుకోగలవు. ఇంకా భయం దేనికీ. ఇంతకీ నీ కొడుకులు సరిగ్గా వుంటారా. ఎదురుతిరిగే రకాలా?"

"పెద్దవాడు చెప్పినట్టే చేస్తాడు. కాని ఆ రెండోవాడే మహా విసిగిస్తాడు. వాడికి ఏదీ గిట్టదు. రేపోమాపో ఇద్దరు కొడుకులకి ఆస్తులు, బిజినెస్‌లు పంచాలిగదా!వెరిసమానంగా వుండాలని నా కోరిక. అందుకే వాడిపేరున- మరో బిజినెస్ ఏర్పాటుచేయాలని అనుకుంటున్నాను"

అప్పుడే పుస్తకాలు తీసుకుని తన గదిలోంచి బయటకు వచ్చాడు- కమలాకరరావు రెండో కొడుకు వరుణ్ తండ్రి చెప్పేవన్నీ అతను వింటూనే వున్నాడు.

"రా! రా! ఇతను నా బాల్యమిత్రుడు. సబ్ కలెక్టర్‌గా పనిచేసి రిటైరయ్యాడు. ఈ వూళ్ళో ఇల్లు కొనుక్కున్నారట. దారిలో తారసపడితే తీసుకువచ్చాను" అంటూ కొడుక్కు పరిచయం చేశాడు గోవర్థనరావుని.

వరుణ్ నమస్కారం చేశాడు.

గోవర్థనరావు ఆప్యాయతగా అతని భుజం తట్టాడు.

"ఇతని పేరుతోనె రా నూతనంగా మరో బిజినెస్ ప్రారంభించాలనుకుంటున్నాను. అంతా రెడీ అయింది. కొత్త భవంతి గృహప్రవేశం, కొత్త బిజినెస్ ప్రారంభోత్సవం ఇంచుమించూ ఒకనెల్లోనే జరుగుతాయి"

వరుణ్ సూటిగా తండ్రికేసి చూసి "వున్న బిజినెస్‌లు చాలవా నాన్న: మళ్ళీ కొత్తవెందుకు! మీకీ వయసులో రిస్క్ దేనికి?"

రిస్కేముందిరా! ఇంజనీరింగ్ చదవడం ఇష్టం లేదన్నావు. డాక్టరు కోర్సు వద్దన్నావు. ఎంబిఎ పూర్తిచేసి శుభ్రంగా బిజినెస్ చేసుకోవచ్చుగదా నువ్వు"

"ఎందుకు చేసుకోకూడదు? అయితే ఈ డబ్బు సంపాదన విషయంలో మీకింకా తృప్తి అనేది కలగలేదా?"

తృప్తేమిటిరా! మనిషికి వున్నది వృష్టి గొడ్డుకు తిన్నది వృష్టి అన్నారు పెద్దలు.

అలా అని ఇంతకూడబెడతావు"

"ఎంతైనా కూడబెట్టాలిరా. మీరు ఇద్దరూ లక్ష్మీపుత్రులనిపించుకోవాలి

"ఏమిటి నాన్న అనిపించుకుదీ! నువ్వేమో కష్టపడి పైకివచ్చినవాడిగా ఘనంగా చెప్పకోవాలి. మేము మటుకు అయ్యా – బాబులిచ్చిన ఆస్తులతో బేవర్సుగాళ్ళలా కనిపించాలి అంతేగా!"

"ఇందులో బేవర్సేముందిరా? తండ్రి ఆస్తే ??"

"తండ్రి ఆస్తే కాకపోతే లోకుల ఆస్తే మనకెందుకుంటుంది?"నీ ఆలోచనా పద్ధతి నాకు ఎంతమాత్రం నచ్చలేదు నాన్నా. నువ్వు స్వయంకృషితో అభివృద్ధిలోకి వచ్చినట్టే మాక్కూడా అలాంటి ఛాన్సు ఇవ్వాలి. అంతేగాని నా కొడుకులకి, నా మనవళ్ళకి, మునిమనవళ్ళ వరకూ కూర్చొని తినేంత ఆస్తి సంపాదించి నేనే ఇవ్వాలనే నీ తాపత్రయం ఏదోరకంగా ఆర్జించిపడేయడం చాలా తప్పని గ్రహించండి డాడీ!"

"బాగుంది. తాతకి దగ్గులు నేర్పినట్టు నువ్వేమిట్రా నాకుచెబుతావు? నేను తిండికి బట్టకి



జొన్నలగడ్డ లలితాదేవి..

ఎంత అల్లల్లాడావో – చదువుకోవడానికి ఎన్ని ఇబ్బందులు పడ్డావో మీకు తెలియదురా. అందుకే మీకు ఏకష్టం కలగకుండా పూవ్వుల్లో పెట్టి పెంచి ఏది కోరితే అది ఇస్తున్నాను"

"ఇస్తున్నావు సంతోషం. అంతవరకూ ఆగిపోతే నేను అవందిస్తాను. వంట్లో బాగాలేదంటూ ఈ అరవైఏళ్ళ వయసులో కూడా ఏ కొత్త బిజినెస్ పెడదాం. ఇంకా ఎంత కూడబెడదాం అనే ఆలోచిస్తున్నావు!ఎందుకంటే మా కోసం అనేగా నువ్వు జవాబిచ్చేదీ. అన్ని ??? ఒకొక్కళ్ళకి నువ్వు ఇస్తుంటే ఎవరికీ కష్టపడి పనిచేయక జల్సాగా ఖర్చుపెట్టుకోబుద్దేస్తే పట్టిజాలాయి వెధవలయ్యారని మళ్ళీ మీరేగా డాడీ అంటారు. మీరేనా లోకులు కూడా ఆదేమాట అంటారు.

స్వయంకృషితో పైకి వచ్చిన వాడిగా నీకు అభినందనలు, ప్రశంసలు... మాకేమో తండ్రి సంపాదించి పడేస్తే దర్జాగా ఖర్చుచేసుకుంటున్నామని నవ్వులు, ఎగతాళిలుఇదేగా డాడీ"

"మాశాపురా! గోవర్ధనం పీడి వాగుడు. ప్రతిదీ పీడిలాగా పెడర్థాలతో ఆలోచించే కొడుకు ఎవడన్నా వుంటాడంటావా?" కినుకగా అన్నాడు కమలాకరం.

అయితే దానికి జవాబు చెప్పింది గోవర్ధనంగాడు వరుణే!

"ఒకళ్ళదాకా అక్కర్లేదు. నాలాగా మా అన్నయ్య ఆలోచించడు. ఎక్కడికోపోతావు దేనికి! వాడికి డబ్బులేని వాళ్ళనిచూస్తే ఎంత హేళనో నీకేం తెలుసు పాడీ గడ్డిపరకలా తీసిపారేస్తాడు. అలా ఎందుకు అంటావు. నువ్వుచెప్పిన ఆ పుష్కల సరప దవల్లే! నీ అల్లుడికి ఎంత పెట్టినా ఇప్పటికీ తృప్తిలేదు ఎందుకు. నీ దగ్గరున్న ఆస్తి మా కొడుకులిద్దరికే ఇచ్చిపోతావేమోనని ఇంకా బాధపడుతూనే వుంటాడు. వాళ్ళక్రింద ఎన్ని లక్షలు ఖర్చుపెట్టావో వాళ్ళకీ గుర్తులేదు. నీకూ లెక్కలేదు. ఇంకా ఏదన్నా బిజినెస్‌లు స్థాపించదల్చుకుంటే నాపేరుతో వద్దులేండి. అన్నయ్య పేరో, మీ అల్లుడి పేరో పెట్టుకోండి.నాకు తగిన విద్యాబుద్ధులు చెప్పించి నా కాళ్ళమీద నేను నిలబడి స్వతంత్రంగా ఆర్జించి మీలాగా మీసం మెలివేసుకునే స్థితి కల్పించండి చాలు. అన్నయ్య ఇంజనీరు చదివినా అది మీ కట్నం రేటు పెంచడానికే తప్ప వాడేం ఉద్యోగాలు వెలిగించడు. వెలిగిస్తే ప్రజలకు నష్టం తప్ప మేలుండదు. ఎంత డొనేషన్లతో అంతదూరం వెళ్లాడో – వాడి శ్రద్ధ ఏపాటిదో మీ వూహకి అందలేదో – అందినా నా డబ్బుపెట్టి ఇంజనీరింగ్ డిగ్రీ సంపాదించలేమా అన్న ధీమాతోనో తెగ డబ్బు వెదజల్లుతున్నారు. తీరిగ్గా మీరేదోనాడు అన్నింటికీ ఆత్మసాక్షిగా జవాబుదారీ కావల్సివస్తుంది. సారీ నా మాటలు కష్టం కలిగిస్తే – కానీ శాంతంగా ఆలోచించుకోండి – మీ మనసుకు మీకే తెలుస్తుంది నేను చెప్పిందాంట్లో నిజం వుందోలేదో అంటూ గోవర్ధనరావు కేసి తిరిగి

"వస్తానండీ బాబాయిగారూ" అంటూ చరచరా వెళ్ళిపోయాడు బయటికి. కమలాకరరావు దిగ్భ్రాంతిగా అలా చూస్తుండిపోయాడు. కాని గోవర్ధనరావు మటుకు వరుణ్‌ని తల్చుకుని మనస్ఫూర్తిగా అభినందించాడు మనసులోనే ●